ఈద్ ముబారక్

- ఉమ్మడి జిల్లాలో భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు
- కిటకిటలాడిన ఈద్గాలు, మసీదులు
- మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన పండుగ
- ముస్లింలకు శుభాకాంక్షలు తెలిసిన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు

నెల రోజులపాటు ఉపవాస దీక్షలు పాటించిన అనంతరం సోమవారం ముస్లింలు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో ఉదయమే కొత్త బట్టలు ధరించిన చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ మసీదులు, ఈద్గాల వద్దకు చేరుకున్నారు. అక్కడ వేలాదిగా సామూహిక ప్రార్థనలు జరిపారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, పర్ణికారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ప్రజాప్రతినిధులు, నాయకులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ తెలియజేశారు. మతపెద్దలు పండుగ ప్రాముఖ్యతను తెలిపారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

- నమస్తే నెట్‌వర్క్, మార్చి 31

నారాయణపేట టౌన్ : ముస్లింకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి

దేవరకద్రలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్ : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

నారాయణపేట టౌన్ : శుభాకాంక్షలు తెలుపుతున్న పేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

మరికల్ : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

భూత్పూర్ : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

మతసామరస్యానికి ప్రతీక రంజాన్

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 31 : మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ నిలుస్తుందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం రంజాన్ పండుగ పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డు సమీపంలో ఉన్న ఈద్గా మైదానంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలు మాజీ మంత్రిని ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ హిందూ, ముస్లిం భేదాభిప్రాయాలు లేకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం భావించవచ్చని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మక్తల్‌లోని ఈద్గా వద్ద ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చిట్టెం ఈద్గా వద్దకు చేరుకొని మైనార్టీలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చిన్న హనుమంతు, నాయకులు రాజుల ఆశిరెడ్డి, గాల్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అన్వర్ హుస్సేన్, ఈశ్వర్ యాదవ్, సాగర్, సాధిక్, అశోక్‌గౌడ్, రఘు, నర్సింహులు, శివా రెడ్డి, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, మార్చి 31: జడ్చర్ల మండలం లో రంజాన్ పండుగను ముస్లింలు సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. పవిత్రరం జాన్ మాసంలో నెల రోజులపాటు ఉపనాస దీక్షలు పాటించిన ముస్లింలు సోమవారంతో వారి ఉపదీక్షలు ముగిసాయి. రంజాన్ పండుగ సందర్భంగా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల్ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, యాదయ్య, చాంద్‌ఖాన్, దానిశ్, ఇంతి యాజ్ ఖాన్, వెంకటేశ్, నర్సింహులు, శ్రీనివాసులు, హఫీజ్, హబీబ్, విజయ్ పాల్గొన్నారు.

మక్తల్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్‌లో..

మక్తల్, మార్చి 31 : మతసామర స్యానికి ప్రత్యేకగా రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ఈద్గాల వద్ద ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చిట్టెం ఈద్గా వద్దకు చేరు కొని మైనార్టీలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చిన్న హనుమంతు, నాయకులు రాజుల ఆశిరెడ్డి, గాల్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అన్వర్ హుస్సేన్, ఈశ్వర్ యాదవ్, సాగర్, సాధిక్, అశోక్‌గౌడ్, రఘు, నర్సింహులు, శివా రెడ్డి, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. మాజీ మంత్రి మాట్లాడుతూ హిందూ, ముస్లిం భేదాభిప్రాయాలు లేకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గంగా, జమున, తహజీబ్‌ను తీసుకొచ్చి దేశంలో ఆదర్శంగా నిలిచామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముస్లిం అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చినట్లు ఆయన గుర్తు చేశారు.

జడ్చర్లలో రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

నేషనల్ హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 31 : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఈనెల 31 నుంచి 5వ తేదీ వరకు జరగనున్న 53వ జాతీయ స్థాయి సీనియర్ బాలికల హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా కేంద్రానికి చెందిన గిరిజా తెలంగాణ జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రంజనీకాంత్, సెక్రటరీ జీయా యొద్దీన్, హమ్మద్, కోచ్ ప్రదీప్, ప్రణవ్ అభినందించారు. జాతీయ స్థాయి పోటీలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

గిరిజా

వక్ఫ్ భూములపై కేంద్రం వైఖరి మార్చుకోవాలి

- బీఆర్ఎస్ మైనార్టీ రాష్ట్ర నాయకుడు సాధిక్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకుడు సాధిక్

భూత్పూర్, మార్చి 31 : వక్ఫ్‌బోర్డు భూములపై కేంద్రం అనుసరిస్తు వైఖరి సరైందికాదని బీఆర్ఎస్ మైనార్టీ రాష్ట్ర నాయకుడు సాధిక్ అన్నారు. సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నేషనల్ మైనార్టీ అసోసియేషన్ పిలుపు మేరకు రంజాన్ వేడుకల్లో నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేస్తునట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వాదన అమలైతే ముస్లింలకు చెందిన వక్ఫ్ బోర్డు ఆస్తులు, ఖబ్రస్థాన్‌లు ఇతరత్ర ఆస్తులపై కేంద్రం అజమాయిషీ నడుస్తుందని పేర్కొన్నారు. ఈ విషయంపై ముష్టింలు మేల్కొనాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, మురళీధర్ గౌడ్, నాయకులు అబూ బకర్, ఖదీర్, అఫ్సర్ పాల్గొన్నారు.

విరాళం అందజేత

మిడ్జిల్, మార్చి 31 : మండలంలోని మంగలిగడ్డ గ్రామపంచాయతీలోని మొదలుకుంట తండాలో మేరమ్మ సేవాలాల్ గుడి నిర్మాణానికి సంత్ సేవా లాల్‌మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్ రూ.50వేలు విరాళం అందజేశారు. ప్రతి ఒక్కరూ గుడి నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మల్లేశ్, నానునాయక్, శ్రీను, రమేశ్, లక్ష్మణ్, మధు, మహేశ్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

అర్జెంటుగా కావలెను

★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.

NT-329238

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

మ్యాన్‌వల్‌గా రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు

- కలెక్టర్ విజయేందిరబోయి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 31 : రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకుగానూ మండల, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజాపాలన సేవా కేంద్రాల్లో మ్యాన్‌వల్‌గానే దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కలెక్టర్ విజయేందిరబోయి తెలిపారు. సోమవారం రాత్రి కలెక్టరేట్ నుంచి జిల్లా అధికారులతో సమీక్షించారు. అంతకు ముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర ఉన్నతాధికారులు కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా అధికారులతో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణపై దూరదృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణ, లక్ష్యం, బడ్జెట్ కేటాయింపు, విధివిధానాలపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం కింద స్వయం ఉపాధి పొందేందుకు దరఖాస్తు చేసుకునే విధంగా అన్ని గ్రామాలు, మండల, మున్సిపల్ కేంద్రాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. టామ్‌టామ్ వేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబీసీ, ఈబీసీ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత వారి కాళ్లపై వారు నిలబడి స్వయం ఉపాధి పొందేందుకు ఇది చక్కటి అవకాశం అన్నారు. ఈ పథకం కింద అర్హత పొందిన లబ్ధిదారులకు జూన్ 2న మంజూరు ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణలో సాంకేతిక ఇబ్బందులను అధిగమించేందుకు మాన్యువల్‌గా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ పోర్టల్‌లో కేవలం ఖాళీ దరఖాస్తులు మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. మాన్యువల్‌గా మాత్రమే దరఖాస్తులు స్వీకరణ కొనసాగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శివేంద్రప్ర తాప్, జడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి శంకరాచారి, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర, ఎల్‌డీఎం భాస్కర్, ఎస్సీ డీడీ సుదర్శన్, డీటీడీవో భక్తునాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బందోబస్తును తనిఖీ చేసిన ఎస్పీ

మహబూబ్‌నగర్ : భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎస్పీ జానకి

నారాయణపేటలో..

నారాయణపేట, మార్చి 31 : రంజాన్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని ఈద్గా వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. డీఎస్పీ లింగయ్య ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సీఐ శివశంకర్, ఎస్సైలు వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్, మార్చి 31 : మహబూబ్‌నగర్‌లో రంజాన్ పండుగను పురస్కరించుకొని ఈద్గాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ జానకి పర్యవేక్షించారు. సోమవారం రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా పట్టణంలోని వానగుట్టలోని ఈద్గా వద్దకు ఎస్పీ వెళ్లి బందోబస్తుపై శాంతి భద్రతలను కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. పోలీసులు 24 గంటల పాటు విధుల్లో ఉంటారని, రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనాలు నిర్వహించే ఈద్గాల వద్ద అదనపు బలగాలను మోహరించామని చెప్పారు. అనంతరం ఈద్గా వద్ద ప్రార్థనలు ముగించుకొని వచ్చిన ముస్లింలకు ఎస్పీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

నారాయణపేట : బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఎస్పీ లింగయ్య

అగ్నివీర్‌కు ఎంపికైన యువకులకు సన్మానం

యోగేశ్, శ్రీనివాసులును సన్మిస్తున్న గ్రామస్తులు

కృష్ణ, మార్చి 31 : మండలంలోని గుడేబల్లూర్‌కు చెందిన యువకులు యోగేశ్, శ్రీనివాసులు ఈనెల 27వ తేదీన వెలువడిన అగ్నివీర్ (ఆర్మీ) ఫలితాల్లో ఆర్మీ ఉద్యోగానికి ఎంపికకావడంతో యోగేశ్, శ్రీనివాసులతోపాటు ఆయా తల్లిదండ్రులను గ్రామస్తులు, అఖిలపక్ష నాయకులు సోమవారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువకులు కూడా యోగేశ్, శ్రీనివాసులును ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులు, గురువులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో అఖిల పక్షనాయకులు పాల్గొన్నారు.

గంపలతో ఊరేగింపు నిర్వహిస్తున్న నాయకులు

ఘనంగా గంప జాతర

ధన్వాడ, మార్చి 31 : శ్రీవేంకటేశ్వర రజక సంఘం ఆధ్వర్యంలో సోమవారం గంప జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంట సామగ్రిని గంపలో పెట్టుకొని గ్రామానికి 2కిలో మీటర్ల వద్ద గల వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద వంటలు చేసి స్వామి వారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారని సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాలకిష్టయ్య, భాస్కర్, వెంకటయ్య, బాలరాజ్, బాలయ్య, వెంకటయ్యములు, జమునమ్మ పాల్గొన్నారు.

మాచారంలో చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల, మార్చి 31 : మండలంలోని మాచారం గ్రామం వద్ద పోలేపల్లి సెజ్‌కు వెళ్లే రోడ్డుపై మాచారం మాజీ ఉప సర్పంచ్ రవి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలి మేద్రాన్ని సోమవారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభంకావడం తోనేఎండలు మండు తున్నాయని చలివేంద్రాల ద్వారా ప్రజలు, వాహనదారులు, ప్రయాణికుల దాహం తీర్చేందుకు చలి మేద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మాచారం మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల్ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, నాయకులు యాదయ్య, ప్రణీల్, నాగిరెడ్డి, శంకర్‌నాయక్, కరాటేశ్రీను, శ్రీశైలం యాదవ్, గిరి, బాలు తదితరులు ఉన్నారు.

మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 31 : మహాత్మా జ్యోతి బాపులే బీసీ గురుకుల విద్యాలయాల్లో 6, 7, 8, 9వ తరగతుల్లో 2025 విద్యా సంవత్సరానికి గానూ మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మహబూబ్‌నగర్ జిల్లా కోఆర్డినేటర్ రవిప్రకాశ్ సోమవారం ప్రకటనలో తెలిపారు. మార్చి 31 వరకు గడువు ఉండగా రాష్ట్ర బీసీ గురుకుల కార్యదర్శి సైదులు 6 రోజులు గడువు పొడిగించారని తెలిపారు. ఈనెల 6వ తేదీ వరకు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈనెల 20వ తేదీన జరిగే ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థుల మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక ఉంటుందన్నారు. అర్హులైన వారు ఈ నెల 6వ తేదీలోగా నిర్దేశిత వెబ్‌సైట్ www.mjptbcwreis.telangana.gov.in, https://mjptbcadmissions.org దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు.

డిగ్రీ విద్యార్థిని అదృశ్యం

నవాబుపేట, మార్చి 31 : మండలంలోని తిమ్మయ్యపల్లికి చెందిన లావణ్య అనే డిగ్రీ చదివే విద్యార్థి అదృశ్యమైనట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు తిమ్మయ్యపల్లికి చెందిన లావణ్య జిల్లా కేంద్రంలో డిగ్రీ చదువుతోంది. కొంత కాలంగా తిమ్మయ్యపల్లిలోని తన సొంత ఇంట్లో తల్లి మంగమ్మతో కలిసి ఉంటున్నట్లు ఎస్సై తెలిపారు. ఈనెల 26వ తేదీన విద్యార్థి తల్లి మంగమ్మ తన రెండో కూతురు వద్దకు వెళ్లింది. ఈనెల 29వ తేదీన తిరిగి ఇంటికి వచ్చి చూడగా.. లావణ్య ఇంట్లో లేదని ఎస్సై పేర్కొన్నారు. ఆమె తల్లి బంధువుల ఇండ్లలో, తెలిసిన వారితో ఎంత వెతికినా ఆచూకీ లభించలేదని, అదే గ్రామానికి చెందిన ఎల్లరి నరేశ్ అనే యువకుడిపై అనుమానం ఉన్నట్లు ఎస్సై తెలిపారు. మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వివరించారు.

బీసీలను అవమానిస్తే గుణపాఠం తప్పదు..

- బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌సాగర్

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 31 : బీసీలను అవమానిస్తే తగిన గుణపాఠం చెబుతామని బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌సాగర్ సోమవారం ప్రకటనలో హెచ్చరించారు. రంజాన్ పండుగ సందర్భంగా మార్కెట్‌యార్డు సమీపంలోని ఈద్గాలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు కుర్చి కేటాయించకుండా అవమానించారని ఆరోపించారు. ఎప్పుడు లేని విధంగా ఈద్గాలో కుర్చీలకు పేర్లు రాసి బీసీ నాయకుడైన శ్రీనివాస్‌గౌడ్‌కు కుర్చి ఇవ్వకుండా అడ్డుకోవడం అవమానంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాల్లో ప్రస్తుత, మాజీలకు సమాన హక్కు ఉంటాయని వాటిని కాదని అగ్రవరాలు చెప్పినట్లు అధికారులు పాటిస్తే తగిన బుద్ధి చెబుతామన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని హెచ్చరించారు.

అంబలి కేంద్రం ప్రారంభం

అంబలి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

మరికల్, మార్చి 31 : మండలంలోని తీలేరు స్టేజీ వద్ద సోమవారం అమరచింత మాజీ ఎమ్మెల్యే వీరా రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని స్థానిక నాయకుడు ప్రశాంత్‌కుమార్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేవతమ్మ, మాజీ జెడ్పీటీసీ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, బజారప్ప, తిమ్మారెడ్డి, కృష్ణయ్య, కుర్మన్న, రాములు, అంజిరెడ్డి, హన్మిరెడ్డి పాల్గొన్నారు.